

కథ

# తరాలు మారుతున్నాయి

✦ పాలంకి సత్య





**దక్షిణామూర్తి గారి ఇల్లు చీమ చిటుక్కుమన్నా వినిపించేటంత నిశ్శబ్దంగా ఉంది. కుటుంబసభ్యులు నలుగురూ మౌనవ్రతం పట్టినట్టు కూచుని టిఫిన్ తింటున్నారు. సాధారణంగా డైనింగ్ టేబిల్ దగ్గర కూచున్నప్పుడు దక్షిణామూర్తి గారి కొడుకు ప్రణవ్, కోడలు రజని వాళ్ళ ఆఫీసులో జరిగిన విషయాలు చెప్తూ ఉంటారు. కారణమేమిటో తెలియదు కానీ ఇద్దరూ ఘర్షణ పడ్డట్లుగా ఉన్నారు.**

కొంచెం సేపయ్యాక నిశ్శబ్దాన్ని అసలు భరించలేని శ్రీవిద్య 'ఈ వేళ నవరతన కూర్మా చేశాను. నేను ఎప్పుడూ చేసే నవరతన్ కూర్మాకి భిన్నంగా నిన్న టి.వి.లో చెయ్యడం చూపించారు. ఈ వేళ కూర్మా బావుందా' అని అడిగింది.

'నువ్వు చెయ్యడమూ అది బాగుండకపోవడమూనా, బ్రహ్మాండంగా ఉంది' అన్నారు దక్షిణామూర్తిగారు.

'చాలా బావుంది అత్తయ్యా' అంది రజని.

'నీది అమృత హస్తమమ్మా వంటకి రుచి నీ చెయ్యి తగలడంవల్లనే వస్తుంది' అన్నాడు ప్రణవ్.

సంభాషణ ఆగిపోయింది. కీ ఇచ్చిన బొమ్మలు కాసేపు తిరిగి ఆగి పోయినట్లుగా శ్రీవిద్య ప్రశ్నకు ముగ్గురూ సమాధానాలిచ్చి మళ్ళీ మౌనం వహించారు. శ్రీవిద్యకు తిరిగి సంభాషణని ఎలా సాగించాలో తెలియలేదు. ఆమె ఆలోచనలో ఉండగానే మిగతా ముగ్గురూ లేచి వెళ్ళి పోయారు. శ్రీవిద్యకి కొడుకూ, కోడలూ ఏమీ మాట్లాడకపోవడం నచ్చలేదు. తనేమైనా తప్పుగా మాట్లాడిందా, పొరపాటున ఏ పనైనా సరిగ్గా చెయ్యలేదా?

శ్రీవిద్య ఆలోచనలనుంచి బయట పడే సరికి కొడుకూ, కోడలూ ఆఫీసులకి వెళ్ళిపోయారు. దక్షిణామూర్తిగారు హాల్లో కూచుని పేపరు చదువు కుంటున్నారు. ఆమె భర్త దగ్గరకు వెళ్ళి 'ఈవేళ ప్రణవ్, రజని ఇద్దరూ మాట్లాడుకోలేదేమిటి ఏమై ఉంటుంది' అంది.


'పేపర్ చూశావా?'

శ్రీవిద్యలో కోపం నసాళాన్ని అంటింది. 'ముందు ఇంట్లో సంగతి ఆలోచించండి తరవాత ప్రపంచ రాజకీయాల్ని మాట్లాడవచ్చు'.

' ఓపని చేద్దాం. ఈవేళ మధ్యాహ్నం వంట చెయ్యకు. వాళ్ళిద్దరూ ఎలాగూ ఆఫీసు కాంటీన్లలోనే తింటారు. మనిద్దరం హోటల్‌కి వెడదాం.'

'నాకు పిచ్చికోపం వస్తోంది. సంభాషణని పక్కదారి పట్టించవద్దు.'

దక్షిణామూర్తిగారు 'నేను చాలా ఆలోచించే మాట్లాడుతున్నాను. నీకో పుస్తకం ఇస్తాను. దాన్ని మొత్తంగా చదివేయి. చదివాక నీ అభిప్రాయం చెప్పు' అన్నారు. శ్రీవిద్య సరేనంది.





AKBAR



## చెన్నై ఫ్యాషన్ షో

మద్రాస్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న ఒయ్యారి సుందరి ఈమె. లిబర్టీ ఫుట్‌వేర్ కంపెనీ నిర్వహించిన ఈ షోకు ఈ సుందరి హావభావాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కురులను తలలోనే దాచి, కృత్రిమ కురులను మాత్రం మెడవంపులదాకా వేలాడదీసిన ఈ సుందరి క్రియేషన్ అద్భుతమనిపించింది. ఈ అందాల పోటీలలో సుమారు పాతికమంది భామల వరకూ పాల్గొని యువకుల హృదయాలను దోచుకున్నారు.

దక్షిణామూర్తిగారు గిఫ్ట్ రాపింగ్ చేసిన పుస్తకం తెచ్చి శ్రీ విద్యకు ఇచ్చారు. ఆవిడ నెమ్మదిగా పెన్ను పేపరుని తీసింది. ఆవిడ ముఖంలో ఆశ్చర్యా నందాలు వెలిగిపోయాయి.

'అరె ఇది నా డైరీ, చిన్నప్పుడు అలవాటు ఉండేది. పిల్లలు పుట్టాక రాయడం కుదరక మానే శాను.'

'నేను నీ డైరీలన్నీ జాగ్రత్తగా దాచిపెట్టాను. ఈ డైరీ మన పెళ్ళయిన మొదటి సంవత్సరందీ. నెమ్మ దిగా చదువు. ఎలాగూ వంట ప్రయత్నం లేదుగా!

శ్రీవిద్య డైరీ తీసి చదవడం ప్రారంభించింది. ఆమె కళ్ళముందు గతం కదలాడింది...

ఎన్నో ఆశలతో, కోటి కోరికలతో శ్రీవిద్య అత్త వారింట అడుగుపెట్టింది. భర్తతో కలిసి సినిమాలకీ, షికార్లకీ తిరగాలనీ, హనీమూన్‌కి ఏ ఊటీయో, కొడైకెనాల్లో వెళ్ళాలనీ, శలవు వస్తే పిక్నిక్ కి వెళ్ళా లనీ ఎన్నో కలలు కంది. పెళ్ళి కొడుకు గవర్న మెంటులో ఆఫీసరు. డబ్బుకి లోటులేదు. హాయిగా జాలీగా ఉండవచ్చును. పెళ్ళయి అత్తవా రింట్లో అడుగు పెట్టిన కొత్తలోనే శ్రీవిద్య తన హనీమూన్ కోరికను భర్తకు చెప్పింది.

దక్షిణామూర్తికికూడా హనీమూన్‌కి వెళ్ళాలనే ఉంది. 'మాకు సర్క్యులర్ రూట్‌లో టిక్కెట్లు ఇస్తారు. ఇక్కడనుంచి ముందుగా బెంగుళూరు వెడదాం. బెంగుళూరు నుంచి గోవా వెడదాము. గోవానుంచి బొంబాయి వెళ్ళి అక్కడ నుంచి ఇంటి కొద్దాం' అన్నాడు.

శ్రీవిద్య సంతోషంతో ఉప్పొంగిపోయింది.

***

మర్నాడు తల్లితో తన హనీమూన్ ప్రోగ్రాం చెప్పాడు. ఆవిడ తాటి చెట్టంత ఎత్తున లేచింది.

'ఏమిట్రా నువ్వు అనేదీ నీ పెళ్ళికని వచ్చిన చుట్టాలింకా వెళ్ళనే లేదు. కొత్త కోడలిని చూద్దా మని వచ్చేవారింకా వస్తున్నారు. ఇలాంటి సమ యంలో మీరిద్దరూ హనీమూన్ అంటూ వెళ్ళిపోతే ఎలా. ఏదైనా పని చేసేముందు ఆలోచించాలి. ఈ పిదపకాలం బుద్ధులు నీకే పుట్టాయా లేక ఆ మహా తల్లి ఆప్పుడే నీ బుర్రకు ఇంజక్షన్లు మొదలెట్టిందా'.

తల్లి వాగ్ధాటిని పూర్తిగా తెలిసి ఉన్న దక్షిణా మూర్తి ఏం మాట్లాడలేదు. శ్రీవిద్యకు అత్తగారి మీద పీకలదాకా కోపం వచ్చింది. తల్లితో ఏమీ మాట్లాడకుండా ఊరుకున్న భర్తమీద రెట్టింపు కోపం వచ్చింది. తల్లితో గట్టిగా చెప్పకూడదా.

రాత్రి అదేమాట భర్తనే అడిగింది. 'నా కోరి కలో నాకేమీ అసమంజసంగా అన్పించలేదు. ఆవి డకి విషయం సరిగ్గా వివరించి చెప్పకుండా ఊరు కున్నారేం'.

'అమ్మ సంగతి నీకింకా తెలియడంలేదు. ఒక విధంగా చూస్తే ఆవిడ అన్నదే రైట్. ఇంట్లో అందరూ ఉండగా మనం వెళ్ళిపోతే ఏం బావుం టుంది. దసరా శలవులూ, దీపావళి శలవులూ కలు పుకుని ఓ ఇరవై రోజులు శలవు పెట్టి ఇద్దరమూ ఎక్కడకైనా వెడదాం'.

'ఎక్కడకైనా ఏమిటి? బెంగుళూరో, గోవా, బొంబాయి అన్నారుగా అ మాట మీదే నిలబ డండి.'

'అలాగే'

***

దసరా శలవులతో కలుపుకుని ఇరవై రోజులు శలవుపెట్టాడు దక్షిణామూర్తి. టిక్కట్లు కొను క్కుందుకు వెడదామనుకునేసరికి తల్లి నుంచి తాఖీదు వచ్చింది. 'పండగకి మీ చెల్లెలినీ, బావగా రినీ రమ్మని ఉత్తరం రాయి.'

'మేము పండగలకి బెంగుళూరూ అవీ చూడ్డా నికి వెడదామనుకుంటున్నాం, చెల్లిని సంక్రాంతికి రమ్మందాం.'

'ఎంతసేపూ మీ ఆవిడ సంగతే ఆలోచిస్తావు కానీ మిగతావేమీ పట్టవా నీకు. అత్తవారింట్లో దాని పరువేంకావాలి. అంతగా ఎక్కడకైనా వెళ్ళాలి అంటే ఓ నాలుగు రోజులు మీ అత్తవారింటికి వెళ్ళి రండి.'

ఆరోజు రాత్రి శ్రీవిద్యని ప్రసన్నురాలిని చేసుకో డంతోటే గడిచిపోయింది దక్షిణామూర్తికి. సంక్రాం తికి తప్పకుండా వెడదామని ఆమెకి నచ్చ చెప్పాడు.

***

సంక్రాంతికి ట్రిప్పు ప్లానింగు చేస్తూండగానే దక్షిణామూర్తి ని అతని తల్లి అడిగింది. 'అబ్బాయి నీ ఉద్యోగంలో ఊళ్ళు తిరగడానికి వాళ్ళే డబ్బిస్తా రుట కదా' అంది.

'అవునమ్మా కానీ నాన్నకి పెన్షన్ వస్తుంది కదా అందువల్ల మీ ఇద్దరికీ ఇవ్వరు. నాకూ, శ్రీవి ద్యకే మాత్రమే ఇస్తారు.'

'ఈ విషయం శ్రీవిద్యకి తెలుసా'?

'నేను చెప్పలేదు. కానీ తనూ చదువుకున్న

అమ్మాయేగా మామూలుగానే తెలుస్తాయి.'

'తెలిసినా ఫరవాలేదులే. నేనూ, నాన్నా కూడా చాలా రోజులుగా ఊళ్ళు చూద్దామనుకుంటు న్నాం. నలుగురం కల్సి వెడదాం. మీ ఇద్దరి ఖర్చూ గవర్నమెంటు ఇస్తుంది. మా ఇద్దరి ఖర్చూ మేమే పెట్టుకుంటాం'

పక్కగదిలో నుంచి తల్లీ కొడుకుల సంభాషణ వింటున్న శ్రీవిద్య పళ్ళు నూరుకుంది. అత్త మామ లకు కాశీ, రామేశ్వరాలు చూడాలని ఉంటుంది. తనకు కాశ్మీరూ, కొడైకెనాలూ చూద్దామని ఉంటుంది. అందరమూ కలిసి ఎలా వెళ్ళడం, ఎక్క డకని కెళ్ళడం. ఒక్క సినిమా చూడ్డానికే గగనమై పోతోంది. ఏనాడైనా సినిమాకి వెడదాం అని మన స్సులో అనుకునే సరికి అత్తగారు ఆ సంగతి పసి కట్టేస్తుంది. ఆరోజు ప్రోగ్రాం అప్పడాలు ఒత్తడమో, వడియాలు పెట్టడమో మొదలవుతుంది.

తను అత్తగారి పొజిషన్లో ఉంటే తనే కొడలితో 'అలా సరదాగా వెళ్ళిరండి' అంటుంది తప్ప కోడల్ని వంటింటికే పరిమితం చెయ్యదు. ఎవరి తోనూ తన కష్టం చెప్పుకునేది కాదు. ఒక్క సినిమా చూడడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు చేశావని తన పుట్టింట్లో వాళ్ళు తననే తిడతారు. తన కన్న తల్లయితే ఆడవాళ్ళు కష్టపడడానికే పుట్టారన్నట్లు మాట్లాడుతుంది. ఎక్కడో ఆవిడ మేనమామ భార్య సవితి వదినగారిని ఆవిడ అత్తగారు ఎన్ని కష్టాలు పెట్టారో విశదీకరిస్తుంది. పడ్డ వాళ్ళెప్పుడూ చెడ్డ వాళ్ళు కాదంటుంది. ఎవరికీ తన ఆశల మేడ ఎలా కూలిపోయిందో చెప్పుకుందుకులేదు. హాయిగా తిని కూచోక ఈ గొడవేమిటంటారు. ఎవరికైనా చెప్తే తన్నే తిడతారు. అలాంటి సమయంలో డైరీ రాయడం మంచిదనుకుంది శ్రీవిద్య. డైరీలో తన మనస్సుకి బాధను కలిగించే సన్నివేశాలు అన్నీ రాయచ్చు. మనస్సుని తేలిక పరుచుకోవచ్చును. శ్రీవిద్య డైరీ మొత్తం చదివింది. తనకి జరిగిన అన్యాయం తన కోడలికి జరక్కుండా ఎలా చూసు కుంటుందో శ్రీవిద్య వివరంగా రాసుకుంది.

***

రెండు గంటల తర్వాత డైరీ మూసేసింది శ్రీవిద్య. ఇంతకీ ఈ డైరీ చదవమని ఈయన ఎందు కిచ్చినట్లు. తనని తన అత్తగారు చూసుకున్నట్లుగా తనేమీ రజనిని చూడ్డంలేదే. కూతురికన్నా ఎక్కు వగా చూసుకుంటోంది. హనీమూన్కి పెళ్ళయిన వెంటనే వెళ్ళాలనీ తనే కొడుకుతో చెప్పి కొత్త దంప తులని కాశ్మీరు పంపించింది. సాయంత్రాలు అలా తిరిగిరమ్మని పంపిస్తోంది. కొడలికి ఇంకా ఏంకా వాలో ఎక్కడ తన ప్రవర్తనలో లోపముందో మరి.

అదే విషయం భర్తను అడిగింది శ్రీవిద్య. ఆయన జవాబు ఏమీ చెప్పకుండా 'తొందరగా డ్రెస్ చేసుకో. నాకు ఆకలేస్తోంది. హోటలికి వెళ్ళి తీరుబడిగా మాట్లాడుకుందాం'అన్నారు.

హోటల్లో కూచున్నాక శ్రీవిద్య భర్తని మళ్ళీ అడిగింది.

'నీకు పట్టుదల ఎక్కువోయ్. అనుకున్నది సాధించేదాకా పోరాడుతావు'.

'నేనెక్కడ అనుకున్నవి సాధించాను. ఎన్ని సార్లు మిమ్మల్ని హనీమూన్కి వెడదామని అడి గాను. ఎక్కడికైనా వెడదామని అన్న ప్రతిసారీ మీ అమ్మ అడ్డం పడలేదా? నేనెక్కడ సాధించాను? ఆవిడ మాటేగా ఎప్పుడూ నెగ్గేది.'

దక్షిణామూర్తి మాట్లాడేలోగా వెయిటర్ వచ్చాడు. వచ్చిన వాడికి రెండు మీల్స్ అని చెప్పి 'నీ కష్టాలన్నీ డైరీలో రాసుకున్నావుకదా. నేను అత్త గారినైతే ఇలా ఉండను అని పదేపదే రాసుకున్నావు కదా అలాగే ఉంటున్నావా?'

'అదే నేను మిమ్మల్ని అడుగుతున్నాను. నేను రజనికి ఏమైనా తక్కువ చేశానా? నా మాటలలో కానీ ప్రవర్తనలో కానీ తప్పు ఉంటే నేను సరి చేసు కుంటాను.'

'నిన్న రాత్రి ప్రణవ్ నాతో ఒక విషయం చెప్పాడు. అప్పటి నుంచి నాకు మనస్సు బావులే దు.'

'నా గురించి చెప్పాడా?'

'నీ గురించి ఏం చెప్పలేదు. మూడు నెలల ఫారిన్ ట్రెయినింగుకి జర్మనీ పంపిస్తారట.'

'ఎంత మంచిమాట విన్నాను. అవును ప్రణవ్ నాతో చెప్పచ్చు కదా. కన్న తల్లిని నేను ఎంత సంతో షించి ఉందునో. నాకు ఎందుకు చెప్పలేదు?'

'ట్రెయినింగు ప్రణవకి కాదు రజనికి'

'అయ్యో అలా అయితే ఎలా? ప్రణవ్కి ఇబ్బంది కదా'.

'చూశావా ఎలా రియాక్ట్ అవుతున్నావో, కొడుక్కి ఫారిన్ ఛాన్స్ వస్తే ఆనందం కోడలికి వస్తే ఆందోళనాను'.

'కోడలికి రాకూడదని కాదు అబ్బాయికి ఇబ్బంది కదా'.

'నిన్న రాత్రి చాలాసేపు నాకు నిద్ర పట్టలేదు. బాల్కనీలో కూచున్నాను. అబ్బాయి గదిలోనుంచి మాటలు వినిపించాయి. కాస్సేపయ్యాక అబ్బాయి వచ్చి బాల్కనీలో నాతోపాటు కూచున్నాడు. అప్పుడే వాడు నాకు విషయం చెప్పాడు. రజనికి వెళ్ళడం ఇష్టంలేదు. మూడు నెలలపాటు ఇంటి బాధ్యత మొత్తం అత్తగారి మీద పడెయ్యడం ఆ అమ్మాయికి ఇష్టంలేదు'. అబ్బాయి వెళ్ళమంటు న్నాడు. ఈ ట్రెయినింగే ఛాన్స్ వదులుకుంటే ప్రమోషన్లు ఆగిపోవచ్చు.'

'ఏదో రజని సరదా పడుతోందని చెయ్యని స్తున్నాం కానీ తను సంపాదించక పోతే మనకి గడవదా ఏమి టి?'

వెయిటర్ భోజ నాలు తెచ్చి పెట్టాడు. దక్షిణామూర్తి అన్నం కలుపుకుంటూ 'ఫారిన్ ఛాన్సు నీ కూతురికో, కొడుక్కో వస్తే వదులు కోనిస్తావా?' అన్నారు.

శ్రీవిద్య మాట్లాడ లేదు.

'నువ్వు ఉత్తమ అత్తగారు బిరుదు కోసం చాలా తాపత్రయపడుతున్నావు కోడల్నీ కొడుకునీ హనీ మూన్కి నువ్వే పంపావు! సాయంత్రాలు సరదాగా తిరిగి రండని పంపుతావు. కానీ వాళ్ళ కోరిక లేమిటో అడిగి చూశావా?'

శ్రీవిద్య 'అదేమిటి ఎవరికైనా హనీమూనే వెళ్ళాలని ఉండదా' అంది.

'ఉండాలన్న రూలు ఎక్కడ ఉంది? మన కోరి కలే వాళ్ళకి ఉండాలన్న నియమం పెట్టుకుంటే ఎలా? తెలిసో తెలియకనో మా అమ్మ నీ కోరికలన్ని టికీ అడ్డుపడింది నీకు తీరని కోరికలన్నీ నీ కోడలి ద్వారా తీర్చుకుని నువ్వు సంతోషపడుతున్నావు. కానీ ఆ అమ్మాయి సంగతి ఆలోచించావా? పెళ్ళికి ఎక్కువ రోజులు శలవు పెట్టడం రజనికి ఇష్టం లేదేమో. ఆ అమ్మాయి ఆ విషయం నీ దగ్గర చెప్పు కోలేదు కదా'.

శ్రీవిద్యకి ఒక్కసారి కళ్ళు బైర్లు కమ్మాయి. నెమ్మదిగా తనని తనే సమాళించుకుంది.

'విద్యా, నీవైపు నుంచే నువ్వు సమస్యలన్నీ ఆలోచించి, నీకు నచ్చినట్లుగా పరిష్కారాలు సాధి స్తున్నావు. మా అమ్మకీ, నీకూ తరాల మధ్య అంతరం ఉంది. నీ కోరికలు ఆవిడ అర్థం చేసుకో లేక పోయింది. నీకూ, రజనికీ మధ్యకూడా అంత రాలు ఉంటే ఎలా? రజని ఉద్యోగిని అయినా కూడా అత్తగారి మీద భారం పడకూడదని ఛాన్సు వదులు కోడానికి సిద్ధపడింది. మా అమ్మ నిన్ను హనీమూ న్కి వెళ్ళనివ్వలేదు. నువ్వు చదువుకున్న దాని వయ్యా పాతతరంలోలా ప్రవర్తిస్తే ఎలా? రజనిని నువ్వే ఎంకరేజ్ చేసి జర్మనీ పంపించు. అప్పుడే ఆ అమ్మాయికీ, నీకూ తరాల అంతరాలు ఉండవు. రజని అప్పుడు నిన్ను నిజమైన ఉత్తమ అత్తగారిగా గుర్తిస్తుంది.'

శ్రీ విద్య విషయం అర్థమైనట్లుగా నవ్వింది. దక్షిణామూర్తి గారు ఆవిడకి ఇష్టమైన ఐస్క్రీం ఆర్డరి చ్చారు. ఐస్క్రీం తింటున్న శ్రీవిద్యకి ఐస్క్రీం లాగానే తరాల మధ్య అంతరాలు కరిగిపోతున్న ట్లుగా అనిపించింది.

★

